పారదర్శకంగా సంక్షేమ పథకాలు

పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి


దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి పారదర్శకతతో అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన 127 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలోనే మొట్టమొదటిసారిగా నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్లలకు పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, తహసీల్దార్ పరమేశం, ఎంపీడీఓ బన్సీలాల్ పాల్గొన్నారు.

మైనార్టీల అభ్యున్నతికి పెద్దపీట

రంజాన్ పురస్కరించుకొని కేలండర్‌ను గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నెల రోజులు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ అల్లా స్మరణలో పవిత్ర రంజాన్‌ను జరుపుకుంటారన్నారు. సీఎం కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. పేద ముస్లింలు రంజాన్ నిర్వహించుకునేందుకు ప్రతి సంవత్సరం నూతన వస్త్రాలు అందిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో మసీదులు, ఈద్గాలు, ఆశీర్ఖానాలు నిర్మించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): నియోజకవర్గంలో దేవాలయ నిర్మాణాలకు చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ప్రకటించారు. జిన్నారంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలో బీసీ కాలనీలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సంఘం నాయకులు వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయాన్ని నిర్మించేందుకు ముందుకు రావటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు చంద్రారెడ్డి, హన్మంత్‌రెడ్డి, గోపాలమ్మ, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధర పెంపుతో పేదలపై భారం

నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర పెంచి పేదలపై భారం మోపిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కల్హేర్, సిర్గాపూర్ స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రాంసింగ్, ఎంపీపీలు గుర్రపు సుశీల అంజయ్య, మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీలు నర్సింహారెడ్డి, రాఘవరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అలీ, ఎంఏ.ఘనీ, ఏపీఎంలు సాయిలు, చంద్రశేఖర్, సర్పంచ్‌లు లచ్చవ్వ, జగం స్వప్న, కిష్టారెడ్డి, ఎంపీటీసీ సంగప్ప, గుర్రపు జలంధర్, నవాబ్‌పటేలు పాల్గొన్నారు

వార్డు కార్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ శంకరయ్య, డిప్యూటీ కమిషనర్, కార్పొరేటర్

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు డివిజన్‌లో వార్డు కార్యాలయం ఏర్పాటుకు గురువారం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, డిప్యూటీ కమిషనర్ బాలయ్య, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ శంకరయ్యలు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం పక్కన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...గతంలో వార్డు కార్యాలయం నిర్మించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. దీంతో నూతన వార్డు కార్యాలయ నిర్మాణానికి రూ. కోటి 40లక్షలు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎస్ఈ శంకర్ నాయక్, టౌన్ ప్లానింగ్ అధికారి స్వామి నాయక్, ఏఈ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం


దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీజేవైఎం నాయకులు



నారాయణఖేడ్: దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

పటాన్‌చెరు టౌన్: ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని పటాన్‌చెరు బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ రాజు గోపాల్ యాదవ్ అన్నారు. గురువారం పటాన్‌చెరు అంబేడ్కర్ విగ్రహం సమీపంలో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. మండల ప్రధాన కార్యదర్శి దీపక్ గౌడ్, విజయ్, సంగమేశ్, ఆదిత్య, రోహిత్, రమేశ్, సాయి, సురేష్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్: రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలు ప్రశ్నార్థకం చేసిన టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ ఉదంతాన్ని నిరసిస్తూ ఏబీవీపీ నారాయణఖేడ్‌లో రాజీవ్‌చౌక్‌లో టీఎస్‌పీఎస్సీ దిష్టిబొమ్మ దహనం చేశారు. నిరసనలో నాయకులు అనిల్, శశికాంత్, శివ, నాగరాజు, శంకర్, రాహుల్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): అందోలు నియోజకవర్గం బీజేవైఎం ఆధ్వర్యంలో హనుమాన్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. కొత్త శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సయ్య సాయి, ప్రధాన కార్యదర్శి సుమన్, మండల అధ్యక్షుడు శివచందర్, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్


పూజలో నీలం మధు ముదిరాజ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్‌నగర్‌కాలనీలో కాలభైరవ విగ్రహ ప్రతిష్ఠాపనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ఠాపనకు తన వంతు బాధ్యతగా రూ.2లక్షల 50వేలు విరాళం అందించానన్నారు. కాలభైరవ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరినట్టు తెలిపారు. రాష్ట్రంలో తిరిగి మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకొస్తుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రవి, చారి, వీరేశలింగం, నవీన్, తలారి మధు ముదిరాజ్, అశ్విన్, పాండు, సురేష్, బ్రహ్మచారిలు పాల్గొన్నారు.

ఒక్క పూట బడులు నిర్వహించాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు


మాట్లాడుతున్న సాయిలు

కొండాపూర్(సంగారెడ్డి): ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే అంగన్ వాడీ కేంద్రాలకు ఒక పూట బడులు నిర్వహించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో అంగన్‌వాడీ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాలలకు మార్చి 15 నుంచి ఒక పూట బడులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అంగన్ వాడీ కేంద్రాలకు కూడా ఒక పూట బడులకు అనుమతి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు శశికళ, మంగ నాయకులు రజిత, శేకమ్మ, విజయలక్ష్మి, శోభా, అరుణ, ఇందిరా, జమున, కల్పన, కవిత, శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది


జోగిపేట(అందోల్): నివాళులు అర్పిస్తున్న దృశ్యం

సదాశివపేట(సంగారెడ్డి): పొట్టిశ్రీరాములు త్యాగం ఎవరూ మరువలేరని వాసవి క్లబ్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని వాసవి కన్యకపరమేశ్వర మందిరంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాండురంగం, యువజన సంఘం అధ్యక్షుడు దిడిగే నాగేష్, నాయకులు అశోక్, శంకర్, భూషఅశోక్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్: ఖేడ్‌లో ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో గురువారం పొట్టిశ్రీరాములు జయంతిని నిర్వహించారు. పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మునిగాల మాణిక్‌ప్రభు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆశయసాధనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దారం కృష్ణమూర్తి, వీరేశలింగం, నగేష్, సత్యనారాయణ, హన్మాండ్లు, రమేష్, టి.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి మున్సిపాలిటీ: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఐబీ ఎదుట అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపాజి అనంతకిషన్, కొంపల్లి విద్యాసాగర్, మ్యాడం రాధాకిషన్, పుల్లూరి ప్రకాష్, శ్రీధర్, భాస్కర్, తోపాజి హరీష్, మధుసూదన్, ఆనంద్, గుండ్లపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): చేనేత సంఘం చౌరస్తా వద్ద ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్య వైశ్య మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు జూకంటి లక్ష్మణ్ గుప్తా, మాజీ జోగిపేట మార్కెట్ చైర్మన్ మనుసానిపల్లి మల్లికార్జున్ గుప్తా, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బస్వ సత్య ప్రకాశ్, మాజీ అధ్యక్షుడు పోల రఘునాథ్, కోశాధికారి గజ్వాడ రాజు, నాయకులు రంగ హరి, చీకోటి శంకర్, మదిరె మురళి, కోట నరేశ్, బీపేట సంపత్, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ సాయిబాబా, రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు బీపేట ప్రేంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం


సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన భానుచందర్

నారాయణఖేడ్: ఖేడ్ మున్సిపాలిటీ పరిధి, 1వ వార్డుకు సంబంధించి చాంద్‌ఖాన్‌పల్లిలో ప్రత్యేక అభివృద్ధి నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, వార్డు కౌన్సిలర్ పుటాల కవిత విఠల్, మార్కెటింగ్ డైరెక్టర్ ర్యాకల గోపాల్, బీఆర్ఎస్ నాయకులు కిష్టారెడ్డి తదితరులు సందర్శించి పనులను పరిశీలించారు. పనులను నాణ్యతతో నిర్వహించాలని గుత్తేదారుకు వారు సూచించారు.

సంగారెడ్డి మున్సిపాలిటీ: చౌటకూర్ మండలం తద్దాన్‌పల్లిలో గురువారం సీసీ రోడ్డు పనులను గ్రామ శాఖ అధ్యక్షుడు కె. భానుచందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో గతంలో రోడ్లు అధ్వాన్నంగా ఉండేవని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాగితాల మానెమ్మ, ఉప సర్పంచ్ చంద్రకళ చంద్రయ్య, వార్డ్ మెంబర్ అంజమ్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీహరి, రషీద్, మహమూద్, మక్సుదలీ, ఎండి మౌలానా, బాల్ రాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖేడ్ ఆస్పత్రికి బాడీఫ్రీజర్ వితరణ


ఫ్రీజర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: ఖేడ్ ప్రాంతీయ ఆస్పత్రికి మాజీ ఎంపీపీ జీవులా నాయక్ బాడీఫ్రీజర్‌ను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అవసరాల కోసం ఆస్పత్రికి ఫ్రీజర్‌ను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జీవులానాయక్‌ను శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో నిర్మిస్తున్న మాతా, శిశు సంరక్షణ కేంద్రం పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. జెడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, పీర్లతండా సర్పంచ్ రాజేష్, ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

బీదర్‌లో బీఆర్ఎస్ బలోపేతానికి కృషిచేయాలి

బీదర్ జిల్లాలో బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని అక్కడి నాయకులను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని కోరారు. ఆ జిల్లాకు చెందిన సిద్ధిరామయ్యస్వామి, సంజీవ్‌కుమార్ హెగ్డే, రిటైర్డ్ హెచ్ఎంల కర్ణాటక రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బబ్లూ, రైతుసంఘం నాయకులు ఎండి జావేద్, సిద్ధుపుల్హరి తదితరులు గురువారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని కలిశారు.

కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మెదక్ పార్లమెంటు ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ పిలుపునిచ్చారు. జిన్నారంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ అధ్యక్షతన గురువారం నిర్వహించారు.

అనంతరం ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. పార్టీలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్, హాత్ జోడో యాత్ర ఇన్‌చార్జి కై లాస్‌కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నిర్మల, టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కాటా సుధా, సఫాన్‌దేవ్, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ రవీందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేశ్, సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూలీల సంఖ్యను పెంచుకోండి

ఈజీఎస్ డీఆర్‌డీఓ శ్రీనివాసరావు


గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

జోగిపేట(అందోల్): ఉపాధి హామీ పనులకు కూలీల సంఖ్యను పెంచుకోవాలని ఈజీఎస్ డీఆర్‌డీఓ శ్రీనివాసరావు సూచించారు. గురువారం జోగిపేట ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో వట్‌పల్లి, అందోల్ మండలాల ఈజీఎస్, ఎంపీడీఓలు, ఏపీఓలు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అందోల్ మండలంలో ఏప్రిల్ 1 వరకూ 6వేల మంది, వట్‌పల్లిలో 4వేల మంది పనుల్లో భాగస్వాములయ్యేలా కృషి చేయాలన్నారు. ఉపాధి పనుల్లో కూలీల హాజరుశాతం పెంచేందుకు ఈజీఎస్ సిబ్బంది క్షేత్ర స్థాయిలో వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అందోలు, వట్‌పల్లి ఎంపీడీఓలు సత్యనారాయణ, జగదీశ్వర్, ఏపీఓలు అర్చన, యూసూఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

హత్నూర(సంగారెడ్డి): ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని పీడీ శ్రీనివాస్ రావు, డీపీఓ సురేష్ మోహన్ అన్నారు. గురువారం హత్నూర మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఇప్పటివరకు గుర్తించిన పనులు ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సూచించారు. హత్నూరలో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ జయదేవ్, ఎంపీడీవో శారదా దేవి, ఎంపీఓ సువర్ణ, ఏపీవో ప్రవీణ్, సర్పంచ్ వీరస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **మృతురాలి కుటుంబానికి సాయం**

జిన్నారం(పటాన్‌చెరు): అన్నారం గ్రామానికి చెందిన చంద్రకళ అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి రూ.10వేల ఆర్థిక సాయం ప్రకటించారు.

◆ **దరఖాస్తు దారులకు నేడు ముఖాముఖి**

పటాన్‌చెరు టౌన్: మైనార్టీ ఆర్థిక ఆసరా(ఎకనామిక్ సపోర్టింగ్) పథకం కింద, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారు రామచంద్రాపురం గ్రేటర్ మహిళా భవన్‌లో ముఖాముఖికి హాజరు కావాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ బాలయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు హాజరుకావాలని, తమ వెంట ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, ఆదాయ నివాస ధ్రువీకరణ పత్రాలు రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలు తీసుకొని రావాలని సూచించారు.

◆ **క్యాంపస్ సెలక్షన్‌లో 23 మంది అభ్యర్థుల ఎంపిక**

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ఆధ్వర్యంలో గురువారం క్యాంపస్ సెలక్షన్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి 50 మంది విద్యార్థులు హాజరుకాగా హెచ్ఆర్ అచ్యుత రమణ ఇంటర్వ్యూలను నిర్వహించారు. మొదటి, రెండు, మూడు రౌండ్లలో 23 మంది అభ్యర్థులు విజయం సాధించి ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హరికుమార్, డైరెక్టర్లు వెంకట్రామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిత, ప్లేస్మెంట్ ఆఫీసర్ నర్సింలు పాల్గొన్నారు.

◆ **బకాయి వేతనాలు చెల్లించాలి**

కంది(సంగారెడ్డి): ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని భారత్ ఖేత్ మజ్దూర్ యూనియన్ జిల్లా నాయకులు ఎంఏ ఖాజా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కంది మండలంలోని గ్రామాల్లో పనిచేస్తున్న కూలీలకు ఐదు వారాలుగా కూలీ డబ్బులు చెల్లించక పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. డబ్బుల కోసం ఎంపీడీవో కార్యాలయం చుట్టూతిరగాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బకాయి వేతనాలు చెల్లించాలని కోరారు.

◆ **బాలుడికి రక్తదానం**

నారాయణఖేడ్: ఓ బాలుడికి శస్త్రచికిత్స కోసం ఓ యువకుడు రక్త దానం చేసి ఔదార్యాన్ని చాటుకున్నాడు. సిర్గాపూర్ మండలం ముబాకర్‌పూర్‌కు చెందిన నాలుగేళ్ల బాలుడు అనారోగ్యానికి గురయ్యాడు. కుటుంబీకులు బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. పరీక్షించిన వైద్యులు గుండెకు శస్త్రచికిత్స చేయాలన్నారు. అందుకు ఏ పాజిటీవ్ రక్తం అవసరమని డాక్టర్లు చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న నాగల్‌గిద్ద మండలం గొందెగామకు చెందిన యువకుడు అనిల్ గురువారం ఆస్పత్రికి వెళ్లి రక్త దానం చేశాడు. అతన్ని బాలుడి కుటుంబీకులు, గ్రామస్తులు అభినందించారు.

◆ **జాతరలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే**

హత్నూర(సంగారెడ్డి): చింతలచెరువు గ్రామంలో కొనసాగుతున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వావిలాల నరసింహులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ అంబటి సుధాకర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రాములు, అంబటి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

◆ **చెరువుల పునరుద్ధరణ**

హత్నూర(సంగారెడ్డి): హత్నూరలో ఏషియన్ పెయింట్స్ ఆధ్వర్యంలో చేపట్టిన చెరువుల పునరుద్ధరణను సర్పంచ్ వీరస్వామి గౌడ్ ప్రారంభించారు. ఒండ్రు మట్టితో వ్యవసాయ పొలాలు సారవంతమై పంట దిగుబడి ఎక్కువ వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్యవతి పెంటేశ్, మాజీ జెడ్పీటీసీ ఆశయ, వార్డు సభ్యులు ఆసిఫ్, నర్సింలు, గ్రామ పెద్దలు, గోల యాదయ్య, మల్లేశం, పాల్గొన్నారు.

◆ **మహిళా దినోత్సవం**

సదాశివపేట(సంగారెడ్డి): బసవ సేవాసదన్ హాల్లో 11, 13 వార్డులోని మహంకాళి సమైక్య సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ రాజేశ్వరి మాట్లాడుతూ నేటి తరం మహిళలు కిరణ్‌బేడిని స్ఫూర్తిగా తీసుకుని రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి మమత, మెప్మా సీఓ రమాదేవి, టీ.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు కల్పన, కార్యదర్శి వరలక్ష్మి, కోశాధికారి పద్మ, మహంకాళీ సమైక్య అధ్యక్షురాలు పద్మ, పాల్గొన్నారు.

◆ **కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి**

మునిపల్లి(అందోల్): కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ మీనాక్షి సాయి కుమార్ గ్రామస్తులను కోరారు. ఖమ్మంపల్లిలో కంటి వెలుగు ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగుతో కంటి చూపు తక్కువ ఉన్న వారు చికిత్సలు చేయించుకోవాలని కోరారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి


లబ్ధిదారుడికి ట్రాక్టర్ అందిస్తున్న ఉమాకాంత్ పాటిల్

ఝరాసంగం(జహీరాబాద్): రైతులు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ సూచించారు. గురువారం ఝరాసంగం డీసీసీబీ బ్యాంకు ఆవరణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నాబార్డ్ ద్వారా మంజూరైన ట్రాక్టరు, మేకల, డెయిరీ యూనిట్‌లను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాలు తీసుకున్న లబ్ధిదారులు వాయిదాల పద్ధతిలో రుణాలు సక్రమంగా చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగదీశ్వర్, సొసైటీ చైర్మన్ గౌసొద్దీన్, డీసీసీబీ బ్యాంకు మేనేజరు వెంకటేశం, సొసైటీ సీఈఓ నిసార్ అహ్మద్, సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

బృంగీశ్వరవాహనంపై ఊరేగిన వీరభద్రుడు


వీరభద్రుడిని ఊరేగిస్తున్న దృశ్యం

జిన్నారం(పటాన్‌చెరు): భద్రకాళీ సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురువారం స్వామివారు బృంగీశ్వరవాహనంపై ఊరేగించారు. దేవాలయ ఈఓ శశిధర్, పర్యవేక్షకులు సోమయ్య ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. స్వామి, అమ్మవార్లసన్నిధిలో ప్రతినిత్యం ప్రత్యేక పూజలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు


పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ నర్సింహారెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపడుతున్నామని గుమ్మడిదల సర్పంచ్ నర్సింహారెడ్డి పేర్కొన్నారు. నీటి సరఫరాకు చేపడుతున్న పైప్‌లైన్ నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నీటి సరఫరా విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార పంపిణీ


సామూహిక సీమంతాల దృశ్యం

పటాన్‌చెరు టౌన్: గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామని పటాన్‌చెరు కార్పొరేటర్ సతీమణి రమకుమార్ యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని గౌతమ్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్ని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మానెమ్మ, చంద్రకళ, రమా, సరిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న రమ

కొండాపూర్(సంగారెడ్డి): ఇందిరా క్రాంతి పథకంలో పనిచేస్తున్న వీఓఏల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు రమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీఓఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీ రమా మాట్లాడుతూ వీఓఏలతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటూ చాలీచాలని వేతనంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే వీఓఏలకు రూ.10 లక్షల బీమా సౌకర్యంతో పాటు రూ.26వేలు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నగేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, నాయకులు ముస్తఫా, మల్లయ్య, అనిత, నరేందర్, మాధవి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

కౌడిపల్లి(నర్సాపూర్): పంటమార్పిడి, కూరగాయల సాగులో ఆదర్శంగా నిలిచిన బాన్స్‌వాడకు చెందిన రైతు మహిపాల్‌రెడ్డిని గ్రామస్తులు, యువజన సంఘం సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. మండలంలోని డాక్టర్ రామానాయుడు వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయక్ ఉత్తమ రైతు మహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన మహిపాల్‌రెడ్డిని సన్మానించిన విషయం విధితమే. దీంతో గ్రామ పంచాయతీలో మహిపాల్‌రెడ్డిని గ్రామస్తులు, యువకులు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ రైతుబంధు అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ ఫారుఖ్, సొసైటీ మాజీ డైరెక్టర్ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, గ్రామస్తులు కుత్‌బొద్దీన్, భూపాల్ రెడ్డి, యాదుల్, పోచయ్య, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.